పలువురికి ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట కమాన్: బాలయ్య బంధువులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 9: సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలయ్య కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. పెరాలసిస్‌తో బాధపడుతున్న మాచాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి కాంతారావును, రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంకం పేటకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు కిష్టారెడ్డిని, సీతారాంపల్లికి చెందిన గుర్రం గ్రీష్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణరావు పేట మండలం లక్ష్మిదేవి పల్లికి చెందిన పాతూరి రవీందర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సిద్దిపేట పట్టణానికి చెందిన పార్టీ కార్యకర్త బాబా (బ్యాండ్) తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇటీవల మృతిచెందిన రిటైర్డ్ ఎస్ఐ రత్నం కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతిచెందారు. ఆర్టీసీ ఉద్యోగి జంగం విధు మాళి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, చందర్‌రావు, రజనీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కిష్టంపేటలో...

కొమురవెల్లి, ఫిబ్రవరి 9: బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి నానమ్మ మల్లమ్మ ఇటీవల మృతిచెందింది. ఆదివారం మండలంలోని కిష్టంపేటలో జరిగిన మల్లమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, నాయకులు తలారి కిషన్, ఏర్పుల మహేశ్, కొడిసేల రాజు, గజ్జె వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



కొమురవెల్లి: కిష్టంపేటలో మల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

బాధిత కుటుంబానికి హరీశ్‌రావు ఆర్థిక సాయం



మిట్టపల్లిలో బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, ఫిబ్రవరి 9: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో బాకీ భిక్షపతి చెందిన నివాసగృహం ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది. ఆ ఇంటిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం పరిశీలించారు. సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ అధైర్యపడొద్దని, అండగా ఉంటానని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణ సహాయంగా రూ. 50వేలు ఆ కుటుంబానికి అందించారు.

దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న హరీశ్‌రావు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిన్నకోడూరు: బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 9: చిన్నకోడూరు మండలం రామునిపట్లకు చెందిన నల్వాల మల్లయ్య, జేరిపోతుల నర్సవ్వ, ఆకుల మల్లయ్యలు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం పంపించగా, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గుజ్జ రాజు, మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం చంద్రం, ఆకుల పరశురాములు, శెట్టిపల్లి భానుచందర్, ఆకుల శివకుమార్‌లు బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్వాల వెంకటేశ్, రాజు, కిషన్, శ్రీనివాస్, స్వామి, గణేశ్, సందీప్, బాబు, శంకర్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రె మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: ఆర్థిక సాయం అందజేస్తున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ కనకయ్య

గజ్వేల్‌లో..

గజ్వేల్, ఫిబ్రవరి 9: గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డుకు చెందిన నర్సి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుకుసున్న మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మికనకయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డాకని భిక్షపతి, కనకరాజు, శ్రీరామ్, సాయిలు పాల్గొన్నారు.

దామరకుంటలో..

మర్కూక్, ఫిబ్రవరి 9: మర్కూక్ మండలం దామరకుంటకు చెందిన బచన నర్సయ్య అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు మృతుడి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. వారివెంట మర్కూక్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, అంజనేయులు ఉన్నారు.

010 ద్వారా వేతనాలు చెల్లించాలి

పీఆర్టీయూ జెండావిష్కరణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

గజ్వేల్, ఫిబ్రవరి 9: ప్రభుత్వ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, తిగుళ్ల లింగంగౌడ్‌లు అన్నారు. ఆదివారం పీఆర్టీయూ ఆవిర్భావం సందర్భంగా కార్యాలయంలో జెండావిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడారు. పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు పెంపొందించడంలో ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బషీరొద్దీన్, జానకీరాంరెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోరులో బీఆర్ఎస్‌ను గెలిపించాలి



చేర్యాల: చుంచనకోటలో మాట్లాడుతున్న మేడిశెట్టి శ్రీధర్, చంటి తదితరులు

కొమురవెల్లి: రాంసాగర్‌లో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

- **బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్**

చేర్యాల, ఫిబ్రవరి 9: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ స్థానిక సంస్థల సన్నాహక సమావేశం ఆదివారం మండలంలోని చుంచనకోటలో జరిగింది. ఈ సందర్భంగా మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ రాష్ట్రంలో సీఎం రేవంత్ కక్షపూరిత రాజకీయాలకు తెరలేపారన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలను ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రచారం చేసి ఇప్పుడు వాటిని అమలుచేయలేక తలకిందులవుతున్న కాంగ్రెస్ సర్కారును ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకునేందుకు గ్రామాలకు వస్తారని, వారిని నమ్మవద్దన్నారు. కేసీఆర్ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వాటిని పటిష్టంగా అమలు చేశారన్నారు. మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాల్వల ద్వారా నీటిని చెరువుల్లో విడుదల చేసి భూగర్భజలాలను పెంచిన ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. కేసీఆర్‌పై కక్షతో తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని సీఎం రేవంత్ నిండామునిచారని, ఇప్పుడు రైతుల బోరుబావుల్లో భూగర్భజలాలు తగ్గిపోయి అన్నదాతలు ఆగమైపోతున్నాడన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూటిపల్లి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ శ్రీనివాస్, గ్రామ శాఖ బాధ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటల ప్రభుత్వం

కొమురవెల్లి, ఫిబ్రవరి 9: కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే అని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి అంకుగారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని రాంసాగర్‌లో స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే కాంగ్రెస్‌పై ప్రజల వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదని, మాటల ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో పాటు నేరవేర్చని హామీలను ప్రజలకు వివరించాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మాజీ సర్పంచ్ అక్కెనపల్లి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పచ్చిమడ్ల సిద్దిరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు అక్కెనపల్లి యాదవరెడ్డి, సురేందర్‌రెడ్డి, దాసరి శేఖర్ తదితరులు ఉన్నారు.

కొమురవెల్లిలో 'కనువిప్ప'

కొమురవెల్లిలో మాట్లాడుతున్న సీఐ రాజు

కొమురవెల్లి, ఫిబ్రవరి 9: కొమురవెల్లి మల్లన్న స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని, చైన్ స్నాచింగ్, పిక్ పాకెటింగ్ జరిగే అవకాశం ఉందని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. మండల కేంద్రమైన చేర్యాలలో సిద్ధిపేట సీపీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజుతో కలిసి మాట్లాడుతూ భక్తులు గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, సోషల్ మీడియా ప్రభావం, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. క్షణికావేశంలో చేసే పొరపాట్లు జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడి పరిష్కరించుకోవాలని, లేనిపక్షంలో పోలీస్ స్టేషన్‌కు రావాలన్నారు. మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాల గురించి పోలీస్ కళాబృందం సభ్యులు కళ్లకు కట్టినట్లు చూపించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాబృందం సభ్యులు, సాంస్కృతిక కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

సన్మానం పొందిన పీఆర్టీయూ విశ్రాంత సంఘ నాయకులు

సిద్దిపేట కమాన్, ఫిబ్రవరి 9: సిద్దిపేట పట్టణంలో పీఆర్టీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లు గారి ఇంద్రాసేనారెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం సంఘ నాయకులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మలు మాట్లాడుతూ.. పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని గెలిపిద్దామన్నారు. పీఆర్టీయూ సంఘం సాధారణ ఉపాధ్యాయునికి ఎన్నో సౌకర్యాలను సమకూర్చే విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. వ్యక్తుల కంటే సంఘం గొప్పదని పలు ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన పీఆర్టీయూ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని ఉపాధ్యాయులు భారీ మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. విశ్రాంత సంఘ నాయకులు భాస్కర్‌రెడ్డి, లావుడియా కిషన్ నాయక్, రిటైర్డ్ ఎంఈవో రామ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కిషన్, వెంకటేశ్వర్‌రెడ్డి, సరస్వతి, మంద లక్ష్మి, సూర్యప్రకాశ్, మల్లేశం, దయానంద రాజుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర భాస్కర్‌రెడ్డి, పాతూరు సుజాత, నీలం శ్రీనివాస్, ఆస లక్ష్మణ్, అనిల్ కుమార్, పాతూరి రమాదేవి, ఎల్లంకి అనిత, సీహెచ్ అనిల్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర రామచంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎర్ర పార్థసారథి, సిద్ధి వెంకటేశ్, భద్రం చంద్రారెడ్డి, మహాదేవరాజ్, వంగ వెంకట్రామిరెడ్డి, వెంకటరమణ, వెంకట నర్సారెడ్డి, శ్రీశైలం, షాడ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

క్రికెట్ టోర్నీ ప్రారంభం

నారాయణరావుపేట, ఫిబ్రవరి 9: మండల కేంద్రమైన నారాయణరావుపేటలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటాం

బియ్యం పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 9: నిరుపేదలకు అండగా ఉంటామని సిద్దిపేట వాసవి క్లబ్ అధ్యక్షుడు మురంశేటి కుమార్ అన్నారు. సిద్దిపేట వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో నాగరాజం, కృష్ణవేణి, శ్రీనివాస్, మంజుల సహకారంతో ఆదివారం 10మంది నిరుపేద కుటుంబాలకు 10 కిలోల చొప్పున బియ్యం, మరో 10 మందికి రూ. 300 ల చొప్పున పెన్షన్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, మంజుల, రవి, వీరేశం, నారాయణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఆదుకోవాలి

శనివారం ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన దృశ్యం..

రాయపోల్, ఫిబ్రవరి 9: తాము డీడీలు చెల్లించినా తమ బోరుబావులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో తమను ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు రైతులు ఆ శాఖ ఎస్ఈకి, డీఈకి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ లైన్‌మెన్ మహిపాల్‌రెడ్డి తమ బోరుబావులకు విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ స్తంభాలు వేయాలని వేడుకున్నా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరం బోరుబావులకు విద్యుత్ కనెక్షన్ కోసం డీడీలు చెల్లించినా కనెక్షన్ ఇవ్వలేదని, సంవత్సర కాలంగా నష్టపోయామని ఆ గ్రామానికి చెందిన రైతులు సంబాగ మల్లయ్య, తుప్పతి బీరయ్య, రాజమల్లు, తుప్పతి సింగయ్యలు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించాలని వారు కోరుతున్నారు. అష్టక ష్టాలు పడుతూ తాము వ్యవసాయం చేస్తుంటే తమను ఇలా ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని వాపోతున్నారు. తాము డీడీలు చెల్లించినా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

తూతూమంత్రంగా ఇచ్చిన కనెక్షన్: రైతులు

ఇందుప్రియాల్ లైన్‌మెన్‌పై శనివారం విద్యుత్ ఉన్నతాధికారులకు రైతులు ఫిర్యాదు చేయగా అధికారులు స్పందించారు. ఆఘమేఘాల మీద ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్ ఇచ్చి తూతూ మంత్రంగా మూడు స్తంభాలకు తీగలు బిగించారని ఆ గ్రామ రైతులు ఆదివారం వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విద్యుత్ కనెక్షన్లు ఇప్పించాలని వారు కోరుతున్నారు.

శతసహస్ర సూర్యనమస్కారాల ప్రదర్శన సక్సెస్

వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ ప్రతినిధి జ్యోతి చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్ అందుకుంటున్న నిర్వాహకులు

శత సహస్ర సూర్య నమస్కారాల కార్యక్రమాల్లో పాల్గొన్న యోగా సాధకులు

- **వండర్ బుక్ ఆఫ్ రికార్డ్**
- **ఎగిరిన సిద్దిపేట కీర్తి పతాక**

సిద్దిపేట, ఫిబ్రవరి 9: ప్రపంచ యవనికపై సిద్ధిపేట కీర్తిపతాక మరోమారు రెపరెపలాడింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన రికార్డు సృష్టించింది. లక్ష సూర్య నమస్కారాలు చేయడం లక్ష్యం కాగా 4,02,154 సూర్య నమస్కారాలు చేసి యోగా సాధకులు ప్రపంచానికి ఆరోగ్య సందేశాన్ని ఇచ్చారు. వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఇంటర్నేషనల్ రికార్డులో ఈ సూర్య నమస్కారాలు నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ ప్రతినిధి జ్యోతి నిర్వాహకులకు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి 1484 మంది యోగ సాధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన జాతీయ స్థాయిలో రికార్డు నెలకొల్పింది. రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యులు, జాతీయ యోగ మెడలిస్ట్, ప్రముఖ యోగ గురువు తోట సతీష్ నేతృత్వంలో ప్రదర్శన, రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. 25ఏళ్లలోపు, ఆపై వయస్సున్న వారికి వేరువేరుగా పోటీలు నిర్వహించారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు జరిగాయి. నాలుగు విభాగాల్లో జరిగిన పోటీల్లో ఐదు సంవత్సరాల నుంచి మొదలుకొని 72ఏళ్ల వయస్సు ఉన్నవారు పాల్గొన్నారు. విద్యార్థులు, యోగసాధకులు, అతిథులు మెడల్, సర్టిఫికెట్లను అందుకున్నారు.

యోగా ఆరోగ్య ప్రదాయిని..

మానవాళికి అమృతవాహిని: జేసీ

యోగా శారీరక ధృడత్వాన్ని, మానసిక ప్రశాంతతను చేకూర్చుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శత సహస్ర సూర్య నమస్కారాల రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. మారుతున్న పరిస్థితుల్లో యోగవిద్యను భాగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రదర్శన ద్వారా సిద్దిపేట జిల్లా కీర్తిని ప్రపంచానికి సగర్వంగా చాటిచెప్పిన నిర్వాహకులను అభినందించారు. సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి మాట్లాడుతూ భారతీయ యోగశాస్త్రం ప్రపంచానికి మార్గదర్శకమన్నారు. అనంతరం రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు, రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు విరాహత్ అలీ, సిద్దిపేట జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు రంగాచారిలు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యాసమహర్షి యోగా సొసైటీ చైర్మన్ డాక్టర్ అరవింద్, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, యోగ సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ విక్రమ్‌రెడ్డి, జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్, ట్రస్మా సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, శిక్షకులు తోట సంధ్య, ప్రభాకర్, రాములు, అంజయ్య, బస్వరాజ్‌కుమార్, నర్సింలు, హరి, కొండా శ్రీనివాస్, ప్రసాద్, కల్లెపల్లి శ్రీను, కవిత, వాసవి, సంధ్య, మంజుల పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పర్యటన

దుబ్బాక, ఫిబ్రవరి 9: దుబ్బాక మండలంలో సోమవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బనాల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని పోతారంలోని శివాలయంలో జరిగే ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. ఆనంతరం దుబ్బాకలో పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు, బీఆర్ఎస్ నాయకులు భారీసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కాడెద్దు, పాడి పశువుల చోరీ

మర్కూక్, ఫిబ్రవరి 9: కాడిఎడ్లను, పాడిపశువులను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన శుక్రవారం రాత్రి నర్సన్నపేటలో చోటుచేసుకుంది. నర్సన్నపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డికి చెందిన ఎద్దు, గేదె, దూడ, అలాగే చేబర్తికి చెందిన మరో రైతు శ్రీశైలం తన వ్యవసాయ బావి దగ్గర ఉన్న రెండు కాడెడ్లను చోరీ చేశారు. వీటి విలువ సుమారు రూ. 6 లక్షల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ మేరకు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు బాధిత రైతులు తెలిపారు.

అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 9: నూతనంగా జిల్లాకు వచ్చిన 102 అంబులెన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని 108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్, సిద్దిపేట కో ఆర్డినేటర్ హరిరామ కృష్ణలు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా అంబులెన్స్‌ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్ పేషెంట్లను వాహనాల ద్వారా సిద్దిపేట ప్రభుత్వ దవాఖానాకు తీసుకువచ్చి, పరీక్షల అనంతరం తిరిగి 102 వాహనంలో వారి ఇంటికి తీసుకెళ్లడం జరగుతుందన్నారు.

ప్రభుత్వం అత్యుత్సాహం మానుకోవాలి

- **రౌండ్ టేబుల్ సమావేశంలో మాలల ఐక్య వేదిక నాయకులు**

సమావేశంలో మద్దతు తెలుపుతున్న మాలల ఐక్య వేదిక నాయకులు

గజ్వేల్, ఫిబ్రవరి 9: ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యుత్సాహాన్ని మానుకోవాలని మాలల ఐక్య వేదిక నాయకులు కొడకండ్ల నర్సింహులు, భైర